క్లుప్తంగా

పుడమితల్లి సేవలో భాగస్వాములు కావాలి

సీఎస్‌పురం (పామూరు): పుడమితల్లి సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పెదగోగులపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం సుబాన్‌బీ అన్నారు. మండలంలోని పెదగోగులపల్లి ఎంపీయూపీ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం నాభూమి నాదేశం కార్యక్రమం నిర్వహించారు.

ఖరీఫ్ ఇ- క్రాప్ నమోదు పరిశీలన


వరిసాగును ఆన్‌లైన్‌లో తనిఖీ చేస్తున్న ఏడీఏ వెంకటరమణ, ఏవో రాధ

సీఎస్‌పురం (పామూరు): పలు ఆర్బీకేల పరిధిలో పంటలను కనిగిరి ఏడీఏ ఎ.వెంకటరమణ, ఏవో కంచం రాధతో కలిసి సూపర్ చెక్ నిర్వహించారు. వరి, కంది, సజ్జ పైర్లకు వీఏఏలు ఇ- క్రాప్ చేయగా 83 ఖాతాలకు సంబంధించి ఆయా రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించారు. ఏడీఏ మాట్లాడుతూ ఇ-క్రాప్ నమోదులో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. వీఏఏలు వి.చిరంజీవి, పి.శ్రీను, యం.వెంకటరెడ్డి, విజయ్‌భాస్కర్, హరీష్, రైతులున్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

పీసీపల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడులో మాదిగపల్లెలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.వి శేషయ్య శుక్రవారం డిప్యూటీ ఎమ్మార్వో శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. 30 సంవత్సరాల నుంచి రోడ్డు కూడా లేదని పేర్కొన్నారు. తెలిపారు. పాఠశాలలో కనీస సౌకర్యాలు లేవన్నారు.

నాణ్యత లోపం లేకుండా చూడాలి

హనుమంతునిపాడు: పాఠశాలల్లో నిర్మాణంలో ఉన్న నాడు- నేడు పథకంలో భాగంగా లింగంగుంట్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో జరుగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులు ఎంఈఓ -2 ఎస్. రమణయ్య శుక్రవారం పరిశీలించారు. ఎంపీటీసీ, వైఎస్ ఎంపీపీ కొదమల బెంజి, ఉపాధ్యాయుడు దయన్న, గ్రామసర్పంచ్ రత్తాలు, ఎం. తిరుపతయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ లలిత

హనుమంతునిపాడు: ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందించాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. శనివారం తన కార్యాలయంలో మాట్లాడుతూ మండలానికి ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద 531 ఇళ్లు మంజూరయ్యాయని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతి సచివాలయం పరిధిలో నిర్వహిస్తామన్నారు. ఏఓ క్రిష్ణారావు, హౌసింగ్ ఏఈ కొండయ్య, ఇంజినీయర్ అసిస్టెంట్లు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ పోటీలకు దిరిశవంచ విద్యార్థులు


ఎంపికైన క్రీడా కారులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

కనిగిరి రూరల్: రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు దిరిశవంచ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్. జ్యోతి బాబు తెలిపారు. తాళ్లూరు మండలంలోని తూర్పు గంగవరం ఉన్నత పాఠశాలలో సత్తా చాటారన్నారు. హెచ్‌ఎం యు. శ్రీనివాసులు, పీడీ ఎస్ జ్యోతి బాబు అభినందించారు.

పరిశుభ్రత పాటించాలి


మొక్క నాటుతున్న ఎంఈఓ నాగేంద్రవదన్

జరుగుమల్లి: గ్రామాల్లో వీధులను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను డస్టు బిన్లలో వేయాలని విద్యార్థులకు ఎంఈఓ బత్తుల నాగేంద్రవదన్ సూచించారు. జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆయన మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ పల్లె ప్రతిజ్ఞ చేయించారు. పరిశుభ్రత గురించి విద్యార్థులకు వివరించారు. ఎంఈఓ-2 డోలా శ్రీనివాసరావు, హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం


గుడ్లూరు: బసిరెడ్డిపాలెంలో సూచనలు ఇస్తున్న సబ్ కలెక్టర్


జరుగుమల్లి: మాట్లాడుతున్న ఎంపీడీఓ జలజాక్షి

గుడ్లూరు: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంకు శ్రీకారం చుట్టిందని కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక అన్నారు. బసిరెడ్డిపాలెం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న వైద్య శిబిరాన్ని సబ్ కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ప్రజలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి సర్వే చేసి యాప్‌లో నమోదు చేశామన్నారు. మొదటి మెడికల్ క్యాంపును బసిరెడ్డిపాలెంలో శనివారం నిర్వహిస్తామన్నారు. తహసీల్దార్ సూర్యానారాయణ సింగ్, ఎంపీడీఓ రాజశేఖర్‌రావు, వైద్యాధికారి మారుతీరావు, ఈఓపీఆర్డీ వెంకటేశ్వరరావు, సీహెచ్‌ఓ భాస్కరరావు, సర్పంచ్ డేవిడ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

హనుమంతునిపాడు: హెల్త్ క్లీనిక్ సెంటర్ల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం చిన్నమల్లవరం కొత్తమల్లవరంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైద్యాధికారి ప్రతాపురెడ్డి పరిశీలించారు. ఆపరేషన్లు అవసరమైన వారికి కార్పొరేట్ ఆస్పత్రిలో ఆపరేషన్లు నిర్వహించి మందులు అందిస్తారన్నారు.

వెలిగండ్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న జగనన్న ఆరోగ్య సురక్ష పథకాని అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేశారు. శుక్రవారం డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ ఏ. సృజన, ఎంపీడీఓ టి. సుకుమార్, వైద్యులు ఫిరోజ్, సునీత రామగోపాలపురం సచివాలయంలో సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు, వలంటీర్లతో సమావేశం నిర్వహించారు.

జరుగుమల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ కె.జలజాక్షి అన్నారు. జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిధిలోని వైద్యాధికారులు, సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు, ఏఎస్‌ఎంలకు అవగాహన కార్యక్రమం జరిగింది. జగనన్న ఆరోగ్య సురక్ష టీం1, టీం 2 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పీహెచ్‌సీ వైద్యులు డా.కంచుకొండ శ్రీధరరెడ్డి, డా.సిహెచ్.సరస్వతి, డా.జె.నాగరాజు, సీహెచ్‌ఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జరుగుమల్లి: ఆరోగ్య వంతమైన సమాజం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని కామేపల్లి పీహెచ్‌సీ డాక్టర్ జి.రేష్మి తెలిపారు. చతుకుపాడు సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటా సర్వే నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి టోకెన్లు ఇచ్చినట్లు తెలిపారు. ఏఎస్‌ఎం యస్.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కె. శ్రీనివాసులరెడ్డి శుక్రవారం తెలిపారు. సర్జరీలు అవసరమైతే రిఫర్ చేస్తారన్నారు.

పామూరు: జగనన్న ఆరోగ్య సురక్ష ఓ వరం అని వగ్గంపల్లె సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య అన్నారు. కొండారెడ్డిపల్లెలో శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. మహాలక్ష్మి పాల్గొన్నారు.


చతుకుపాడులో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రేష్మి, వైద్య సిబ్బంది


కొండారెడ్డిపల్లెలో ఓపీ కార్డు అందజేస్తున్న సిబ్బంది


హనుమంతునిపాడు: చిన్నమల్లవరంలో సర్వే నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది


వెలిగండ్ల: రామగోపాలపురంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ సృజన

కనిగిరిలో ఏసీబీ కలకలం

- లంచం తీసుకుంటున్న సర్వేయర్‌ను పట్టుకున్న ఏసీబీ
- వివిధ శాఖల అధికారుల్లో కలవరం

కనిగిరి రూరల్: భూమి సబ్‌డివిజన్ చేసి సర్వే రిపోర్టు ఇచ్చేందుకు రూ.30 వేలు లంచం తీసుకుంటున్న కనిగిరి మండల రెవెన్యూ సర్వేయర్ అల్లం రంగస్వామిని ఏసీబీ అధికారులు శుక్రవారం దాడిచేసి పట్టుకున్నారు. దీంతో వివిధ శాఖ అధికారులు పరారయ్యారు. ప్రధానంగా తహసీల్దార్ కార్యాలయంలోని వీఆర్వోలు, వివిధ స్థాయిలోని అధికారులు అదృశ్యమయ్యారు. రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోని అధికారులు, సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లు పత్తా లేకుండా పోయారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు కరువయ్యారు. బిక్కు బిక్కుమంటూ సబ్ రిజిస్టర్ ఆఫీసులో ఇతర సిబ్బంది విధులు నిర్వహించారు. పలు శాఖల ఉన్నతాధికారులు ఏసీబీ అధికారులు కనిగిరి వదిలి వెళ్లేంత వరకు సీట్లల్లో కూర్చోలేదు.

రెండు నెలల్లో రెవెన్యూ శాఖలో ఇద్దరు అధికారులు పట్టివేత

ఒకే శాఖలోని ఇద్దరు అధికారులు రెండు నెలల వ్యవధిలో ఏసీబీ అధికారులకు పట్టుబడటం కనిగిరిలో చర్చనీయాంశంగా మారింది. దీన్ని బట్టి చూస్తే కనిగిరి రెవెన్యూ శాఖలో అధికారులు ఏ స్థాయిలో దోపిడీ చేస్తున్నారో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆగస్టు 11వ తేదీ వీఆర్వో కాసు వేణుగోపాల్‌రెడ్డిని ఏసీబీ అధికారులు పట్టుకున్న సంగతి విదితమే. ఇంతలోనే మండల సర్వేయర్ రంగస్వామి ఏసీబీకి పట్టుబడటంతో రెవెన్యూ అధికారులు బిక్కు బిక్కుమంటున్నారు. కాగా రెవెన్యూ శాఖలో మరో ఇద్దరు వీఆర్వోలు, అధికారుల పేర్లు కూడా ఏసీబీ అధికారుల జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది.


తహసీల్దార్ కార్యాలయం వద్ద గుమిగూడిన జనం

అంగన్‌వాడీ సేవలు అమూల్యం


హనుమంతునిపాడు: సెక్టార్ సమావేశంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్


వలేటివారిపాలెంలో మాట్లాడుతున్న సీడీపీఓ శర్మిష్ట

పామూరు: అంగన్‌వాడీ కేంద్రాలద్వారా అందే సేవలు అమూల్యమైనవని డాక్టర్ హరిబాబు, ఎంపీటీసీ పోలినేని శ్రీను, సర్పంచ్ చల్లా రత్తమ్మ అన్నారు. దొడ్డవెంకటపల్లి, బొట్లగూడూరు అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ మాసోత్సవాలు సూపర్‌వైజర్‌లు పార్వతి, పద్మజ అధ్యక్షతన నిర్వహించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. బి.విమల, సీహెచ్‌వో డి.అనంతలక్ష్మి, ఫణికుమారి, మహిళా పోలీస్ శైలజ పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

వలేటివారిపాలెం: గర్భిణులు పోషకాహారం తీసుకోవడం వలన పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ శర్మిష్ట పేర్కొన్నారు. వలేటివారిపాలెంలో ఆమె.. కొండసముద్రంలో సూపర్‌వైజర్ సునీత అధ్యక్షతన శుక్రవారం అవగాహన కార్యాక్రమాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ లలితకుమారి, అంగన్‌వాడీ టీచర్ శిరోమణి, లక్ష్మమ్మ, ఉషా, హెల్పర్లు పాల్గొన్నారు.

శాఖాపరమైన చర్యలు తప్పవు

హనుమంతునిపాడు: సమయ పాలన పాటించని వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని సూపర్‌వైజర్ కమలాకుమారి అన్నారు. శుక్రవారం సీతారాంపురం అంగన్‌వాడీ సెంటర్లో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. సెంటర్లు తీయడం లేదని ఫిర్యాదులు వచ్చిన కార్యకర్తలపై చర్యలు తప్పవన్నారు. పౌష్టికాహారం మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు. సెక్టార్ అధ్యక్ష , కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తనీయొద్దు


మాట్లాడుతున్న ఎంపీపీ కోటేశ్వరమ్మ

టంగుటూరు: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం ఎంపీడీఓ రత్నజ్యోతి నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తమ శాఖల పురోగతిని వివరించారు. టంగుటూరు సర్పంచి మద్దిరాల మమత మాట్లాడుతూ.. టంగుటూరులో ఉపాధి హామీ గ్రూపులు, కూలీల వివరాలు కోరితే ఏపీఓ సుభాషిణి ఇవ్వలేదని సభలో ప్రశ్నించారు. దీనిపై ఏపీఓ మాట్లాడుతూ.. కొద్ది రోజుల క్రితం సర్పంచి భర్తకు వివరాలు అందించానని, అయినా ప్రజలు ఓట్లు వేసి గెలిపించింది మద్దిరాల మమతనా లేకా ఆమె భర్తనా అని అనడంతో ఆమె నీళ్లనమిలారు. టంగుటూరు ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు మాట్లాడుతూ.. రామతీర్థం జలాలు ఎస్సీ, బీసీ కాలనీలకు అందించాలని కోరారు. మండలంలోని అన్ని ఆర్బీకేల్లో ఎరువులు, సబ్సిడీపై శనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయాధికారి స్వర్ణలత తెలిపారు. సమావేశంలో లింగంగుంట రవిబాబు, వైస్ ఎంపీపీ దగ్గుమాటి సుమన్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్బారావు, ఇతర అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు కామేపల్లి విద్యార్థులు


జూడో పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

జరుగుమల్లి: మండలంలోని కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 9 మంది రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యారని ఇన్‌చార్జి హెచ్‌ఎం కె.ఆదాం తెలిపారు. ఈ నెల 26వ తేదీన ఒంగోలులోని ఏబీఎం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-19 జూడో పోటీల్లో బాలుర విభాగంలో డి.చరణ్‌రాజ్(40 కేజీలు), కె.జశ్వంత్ కుమార్(50 కేజీలు), పివి.సాయిచరణ్(55 కేజీలు), ఎం.బెంజిమెన్(73 కేజీలు), జీవీ.ప్రవీణ్(90 కేజీలు), బాలికల విభాగంలో డి.బ్రాహ్మణి(36 కేజీలు), ఎ.బిందు(40 కేజీలు), యు.సుహాసిని(44 కేజీలు), యు.భవాని(63 కేజీలు) ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. వీరు తిరుపతి, అనంతపురంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పీడీ నర్రా కోటేశ్వరరావు తెలిపారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

సుందరంగా అలవేటి మండప నిర్మాణం


అమ్మవారి అలవేటి మండప భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

కందుకూరు: గ్రామ దేవత అంకమ్మతల్లి ప్రధాన ఆలయానికి మరింత శోభను తీసుకొచ్చేలా ఆలయానికి ముందుభాగంలో అలవేటి మండప నిర్మాణం జరుగుతోందని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అలవేటి మండప నిర్మాణానికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ రూ. 3 నుంచి రూ. 3.50 కోట్ల ఖర్చుతో ఈ మండపం పూర్తిగా రాతితో నిర్మిస్తామని చెప్పారు. గ్రామదేవతల వంశపారంపర్య ధర్మకర్త దివి లింగయ్యానాయుడు, కమిటీ సభ్యులు తల్లపనేని వెంకటేశ్వర్లు, పిడికిటి వెంకటేశ్వర్లు, ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, ఆవుల మాధవరావు, గాండ్ల శ్రీనివాసులు, మురళీకృష్ణ, మాదాల మాల్యాద్రి, కొడాలి కోటేశ్వరరావు, ఆలయ శిల్పి శ్రీనివాస్, అమ్మవారి ఆచారస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని శీలంవారిపల్లె కేవీఎస్ఎల్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులను శుక్రవారం ప్రస్తుత హెచ్‌యం యస్.తిరుపతయ్య అధ్యక్షతన ఎంఈవో జె.ప్రసాదరావు, సహోపాధ్యాయులు సన్మానించారు. బదిలీపై వెళ్లిన వారిలో హెచ్‌ఎం సజ్జల వెంకటేశ్వర్లు, పీఎస్, ఆంగ్ల, గణిత ఉపాధ్యాయులు వి.వెంకట్రావు, జి.పోతురాజు, జి.పుల్లయ్య ఉన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

టంగుటూరు: చెల్లెమ్మతోటలోని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు కుటుంబంతోనే మొదటి క్లినికల్ పరీక్షలతో ఆరోగ్య సురక్ష ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. ఈమేరకు వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు శుక్రవారం తెలిపారు. వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరవ్వాలన్నారు.

సెలవుపై వెళ్లిన కనిగిరి ఎస్సై

కనిగిరి రూరల్: కనిగిరి ఎస్సై దాసరి ప్రసాద్ దీర్ఘకాలిక సెలవుపై శుక్రవారం రాత్రి వెళ్లారు. ఈమేరకు ఎస్సైగా ఇన్‌చార్జి బాధ్యతలను ఏఎస్సై చాంద్ బాషాకు అప్పగించారు. రెండు నెలలు లాంగ్ మెడికల్ లీవ్ పెట్టినట్లు తెలిసింది. అయితే ఎస్సై సెలవుపై వెళ్లడం పట్ల ఆశాఖలో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.


నీటి సరఫరా సమావేశం నేడు

కనిగిరి రూరల్: మున్సిపాలిటీలో నీటి సరఫరాకు తగు సూచనలు, సలహాలు స్వీకరించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చేసేందుకు ఈ నెల 30న ప్రీ బ్రిడ్ సమావేశం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ డీవీఎస్ నారాయణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో శనివారం ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి అర్హత గల కాంట్రాక్టర్లు అంతా హాజరు కావాలని కోరారు.

ఉద్యాన కళాశాలలో స్వచ్ఛ భారత్

కందుకూరు రూరల్: మండలంలోని ఓగూరు వద్ద ఉన్న డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాలలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అసోసియేట్ డీన్ ఎస్ఎస్.విజయ పద్మ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.యోహాన్, పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి


రైతులకు సూచనలిస్తున్న సీనియర్ గ్రేడింగ్ అధికారి సిద్ధరాజు

జరుగుమల్లి: పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటలైన మిరప, శనగ, మినుము, పెసర సాగు వైపు మొగ్గు చూపాలని టుబాకో బోర్డు సీనియర్ గ్రేడింగ్ అధికారి జి.సిద్ధరాజు సూచించారు. జరుగుమల్లి మండలంలోని చిరికూరపాడు గ్రామంలో పొగాకు రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. వేలం నిర్వహణాధికారి ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రపంచంలో వివిధ దేశాల్లో పండిస్తున్న పొగాకు పరిమాణాన్ని రైతులకు వివరించారు. గత ఏడాది లభించిన ధరలను చూసి అధిక ధరకు బ్యారన్లు, పొలాలు కౌలుకు తీసుకోవద్దని చెప్పారు. రైతులందరూ సకాలంలో ఎరువులు పొందాలని సూచించారు. పొగాకు నాటిన 15 రోజుల్లోగా బోర్డుకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఐటీసీ అధికారి జి.వెంకట్రావు, క్షేత్ర సహాయకులు జైమౌనికబాయి, కె.పద్మిని తదితరులు పాల్గొన్నారు.

దేశ సమైక్యత పెంపొందించండి


కరేడులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఉలవపాడు: విద్యార్థులు దేశ సమైక్యతను పెంపొందించే విధంగా ఉండాలని హెచ్‌ఎం పి. శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం కరేడులో మేరా మట్టి మేరాదేశ్ ర్యాలీ నిర్వహించారు. సీఆర్‌పీ యం.కృష్ణ, వ్యాయామ అధ్యాపకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

వీరేపల్లిలో..

మోడల్ స్కూల్‌లో కార్యక్రమం నిర్వహించారు. స్కూల్‌లోని మట్టితో అమృత కలశాన్ని తయారు చేసి దానిని అలంకరించి ఊరేగిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండలంలో పాఠశాలలు, కార్యాలయాల్లో నాదేశం నామట్టి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మూడు రంగుల జెండా ఊపుతూ ర్యాలీ నిర్వహించారు. నాదేశం, ఎంఈఓ ఎస్ .రమణయ్య అవగాహన కల్పించారు.


హెచ్‌ఎంపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయుల

చిన్నారులకు వైద్య పరీక్షలు

ఉలవపాడు: స్థానిక సీహెచ్‌సీలో చిన్నారులకు శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఆయుష్మాన్‌భవ కార్యక్రమంలో భాగంగా కందుకూరు ఏరియా వైద్యశాల చిన్నపిల్లల వైద్యనిపుణులు వెంకట సుబ్బయ్య జాగ్రత్తల గురించి వివరించారు. వైద్యాధికారి ఐశ్వర్య, వైద్యుడు హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

కూలీ రేట్లు పెంచాలి

కనిగిరి రూరల్: ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న లైసెన్స్ పోర్టర్లకు కూలీ రేట్లు పెంచాలని ఏఐటీయూసీ నేత జి. బాలిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నిరసన తెలిపారు.

యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన

కనిగిరి రూరల్: ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని న్యాయవాది, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ఏబీఆర్ కళాశాలలో శుక్రవారం మండల న్యాయసేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ సంస్థ, కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏబీఆర్ విద్యాసంస్థల అధినేత ఆవుల బసిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న, పారాలీగల్ వలంటీర్ మంద్రు రమేష్ పాల్గొన్నారు.

ముమ్మరంగా ఏపీటీఎఫ్ సభ్యత్వాలు


ఏపీటీఎఫ్ సభ్యత్వాలను నిర్వహిస్తున్న యూనియన్ నాయకులు

హనుమంతునిపాడు: మండలంలో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయులు శనివారం ముమ్మరంగా సభ్యత్వాలు నమోదు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ మండలంలో హనుమంతునిపాడు, సీతారాంపురం, వాలిచర్ల, ముప్పళ్లపాడు దొడ్డిచింతల, తదతర పాఠశాలల్లో ఏపీటీఎఫ్ సభ్యుల సభ్యత్వం చేశామన్నారు. రాజ్‌కుమార్, కేవీ సుబ్బయ్య, శ్రీను, మాలకొండయ్య పాల్గొన్నారు.

టెలీమెడిసిన్ సేవలు సద్వినియోగం చేసుకోండి

కనిగిరి రూరల్: గుండె జబ్బులతో బాధపడుతున్న వారు ఉచిత టెలీమెడిసిన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి డీఎస్పీ రత్నాకర రామరాజు అన్నారు. స్థానిక గార్లపేట రోడ్డులోని ఏబీ క్లీనిక్ కేంద్రంలో ఒంగోలు చైతన్య కార్డియాక్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత టెలీమెడిసిన్ శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, డాక్టర్ కృష్ణ చైతన్యను, ఏబీ సూపర్ స్పెషాలిటి క్లీనిక్ నిర్వాహకులు నాయబ్ రసూల్‌ను ఘనంగా సన్మానించారు. విశ్రాంత హెచ్‌ఎం ఎస్‌కే మస్తాన్‌వలి, ఇస్కాన్ కేంద్ర కమిటీ సభ్యుడు గుత్తి శ్రీధర్, విజేత కళాశాలల అధినేత పి. అరుణోదర్, సయ్యద్ నాయబ్ రసూల్, ఈర్ల రామరాజు, ఎస్‌కే బారాయిమామ్, కె. పెద్దన్న, చంద్ర శేఖర్, నారాయణ, సయ్యద్ ఇస్మాయిల్, మాజీ ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీను, చెరుకూరి చిన కాశయ్య పాల్గొన్నారు.

జగనన్న పాల వెల్లువతో అధిక ధరలు


జమ్ములపాలెంలో రైతులతో మాట్లాడుతున్న పశువైద్యాధికారి

టంగుటూరు: జగనన్న పాల వెల్లువతో పాడి రైతులకు అధిక ధరలు పొందుతున్నారని పశువైద్యాధికారి విజయ మాధవి పేర్కొన్నారు. మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో శుక్రవారం నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ రుణ మేళా నిర్వహించారు. పశువైద్యాధికారి మాట్లాడుతూ.. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పాడి రైతులకు ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రుణాలకు 26 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జేపీపీ రూట్ ఇన్‌చార్జి కుమార్, వీఏఏ నయామి, వెలుగు సీసీలు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.